## శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబిక

ఉందని,మహర్షి వాల్మీకి ఆశయాలు, ఆదర్శాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. వారి బోధనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని, సమాజంలో ధర్మం, సత్యం, మానవీయ విలువలు మరింతగా పెంపొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంపీ అంబికా తెలిపాడు. ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.





## పోలీసుల తీరు.. అసహనం..అనుమానం..!

బంద్ చేయించారు. కానీ 100 మీటర్ల లోపు ఉన్న వైన్ షాప్ మాత్రం తెరిచి ఉంచడంతో ప్రజలకు అనుమానాలు రెట్టింపు అయ్యాయి. పోలీసులు గస్తీ తిరుగుతున్నా వైన్ షాపును మూయించే ప్రయత్నం చేయకపోవడం పలువురు స్థానికులుప్రశ్నించారు. మరోవైపుజర్నలిస్టులను సైతంనామినేషన్ కేంద్రంలోకి రానివ్వకపోవడంతో లోపల ఏదో జరుగుతోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ఇచ్చే సమాచారాన్ని రాసుకోవాలని పోలీసులు సూచించడంతో రిపోర్టర్లు అసహనంతో వెనుతిరిగారు. ఆ పని చేయడానికి తామే కావాలా? అని ప్రశ్నించారు. గోరంట్లలో నామినేషన్ల మొదటి రోజు జరిగిన సంఘటనలాంటి ఘటనలు జరిగితే బయట ప్రపంచానికి ఎలా తెలుస్తుందనిప్రశ్నించారు. ఏదైనాజరగకూడనిదిలోపలజరిగితే కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి చర్యలు తీసుకొంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అతి జాగ్రత్త చర్యల మాటున పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అబాసుపాలవుతోంది. ఏదిఏమైనా మండలంలో జరుగుతున్న ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగియాలని ప్రజలు కోరుతున్నారు.

## మేయర్, కార్పొరేటర్ల అభ్యర్థుల విజయం కోసం పని చేయండి

ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. అనంతరం ఎస్ఆర్ నాగభూషణం మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి విజయం సాధిస్తేనే అనంతపురం నగరం అభివృద్ధి చెందుతుందన్నారు.కావున బీసీనాయకులంతా మేయర్అభ్యర్థిఅజేష్ యాదవ్‌తో పాటు కార్పొరేటర్ల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పెద్ద ఎత్తున బీసీ నాయకులు, యువత పాల్గొన్నారు.

## ఆత్మకూరులో హై టెన్షన్

చేరు కున్నారు డ్రోన్లతో స్పెషల్ పార్టీ పోలీసులతో డేగ కన్ను పెట్టారు రెండు పార్టీల నాయకుల వద్ద అప్రమత్తంగా ఉండాలని పోలీసు బలగాలు కు సూచించారు అప్పటికే రెండు పార్టీల కార్యకర్తలు నాయకులు నువ్వా నేనా అన్న విధంగా కేకలు వేయసాగారు నామినేషన్ తప్పక వేయాలని వైసీపీ వర్గీయులు ఏఎస్పీతో వాదన చేశారు తప్పక వేయిస్తామని అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఉండాలని తెలిపారు ఎటువంటి ఘర్షణలో జరగకుండా పోలీసు బలగాలు చాకచక్యంగా వ్యవహరించి ఘర్షణలు జరగకుండా ఆపారు దీంతో నామినేషన్ టైమింగ్ పూర్తి కావడంతో ఇరు పార్టీల వారు శాంతియుతంగా వెళ్లిపోయారు శుక్రవారం ఏం జరుగుతుందో చూడాలి



## కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి

తన నివాసంలో ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీలన్నీ ఐక్యంగా ఎన్నికల బరిలో నిలుస్తున్నాయని స్పష్టం చేశారు.మూడు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు పురపాలక ఎన్నికల్లో జనసేనకు మూడు, భారతీయ జనతా పార్టీకి రెండు వార్డులను కేటాయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ తరఫున 9వ వార్డులో నాగరత్నమ్మ, 37వ వార్డులో భాగ్యమ్మ పోటీ చేస్తున్నారని వెల్లడించారు. జనసేన తరఫున కూడా ముగ్గురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తారని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతోపాటు కూటమి భాగస్వామ్య పార్టీలైన భారతీయ జనతా పార్టీ, జనసేన అభ్యర్థులను సైతం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి ఐక్యతను చాటుతూ అన్ని వార్డుల్లోనూ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు అందిస్తోందని, వాటి ద్వారా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని కాలవ శ్రీనివాసులు తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధికార్యక్రమాలు వేగంగాముందుకుసాగుతున్నాయని పేర్కొన్నారు. కూటమి పార్టీల మధ్య ఉన్న ఐక్యతను పురపాలక ఎన్నికల్లోనూ ప్రతిబింబించాలని, ప్రజలు కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి అఖండ విజయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి,భారతీయ జనతా పార్టీ నాయకురాలు వసుంధరాదేవి పాల్గొన్నారు.

# జిల్లాలో చిందనూరు జోరు





- అన్ని స్థానాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసిలలో పోటీ చేయడానికి బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు వ్యూహం
- జెడ్పీ చైర్పర్సన్ అభ్యర్థిగా గొల్ల రాజేశ్వరి
- కనేకల్ జడ్పిటిసి అభ్యర్థిగా రాజశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు
- నిండు మనసులతో బీఎస్పి నేతలను ఆశీర్వదించాలని చిండనూరు విజ్ఞప్తి
- కూటమి నేతల మోసాలకు ప్రజలు ఈ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పాలని పిలుపు
- ప్రజలారా ఇక మోసపోకండి ఈ ఎన్నికల్లో కూటమినేతలకు గట్టి బుద్ధి చెప్పండి
- ఓటును ఏనుగు గుర్తుపై బలంగా నొక్కి గట్టి మద్దతు తెలిపి తమ నేతలను ఆశీర్వదించండి

**రాయదుర్గం అక్టోబరు 22 మనం న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ తరఫున జిల్లా పరిషత్ చైర్పర్సన్ అభ్యర్థిగా గొల్ల రాజేశ్వరిని బీఎస్పి పార్టీ బరిలో నిలిపింది. అనంతపురం రూరల్ మండల పరిధిలో గురువారం ఆమె తన నామినేషన్ దాఖలు చేసింది. అదేవిధంగా రాయదుర్గం రూరల్ జెడ్పిటిసి గా దాసరి రేణుక, కనేకల్ మండల జడ్పిటిసి గా సూరం రాజశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. గొల్ల రాజేశ్వరి గారిని అనంతపురం జిల్లా బీఎస్పీ పార్టీ తరఫున జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా చిందనూరు నాగరాజు రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు ప్రకటించడంజరిగింది. ఈసందర్భంగా చిందనూరు నాగరాజు మీడియాతో మాట్లాడారు. తమ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే వ్యవసాయం, నీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సాధించి రైతన్నలకీ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్కిల్ డెవలప్మెంట్స్థానిక ఉపాధిఅవకాశాలు మెరుగుపడేలా చూస్తామని, మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు నిలుస్తామని పేర్కొన్నారు. విద్యా,ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి కోసం రోడ్లు, మంచినీటి సౌకర్యాలు వీధి దీపాలు మెరుగు పరుస్తామని ప్రజలకు పారదర్శక పాలన అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ రెండున్నర ఏళ్లలో కూటమి ప్రభుత్వం అనేక వాగ్దానాలను ఇచ్చే వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలందరినీ మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి గట్టిబుద్ధి చెప్పేసమయం ఆసన్నమైందని ప్రజలు గట్టిగా మీ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుపై బలంగా నొక్కి తమ నేతలను ఆశీర్వదించి పారదర్శక పాలనకు మద్దతు తెలిపాలని విజ్ఞప్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుకాసానినాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అంకే కుల్లాయప్ప అడ్వైజర్ కమిటీహరి ప్రసాద్ అడ్వకేట్ తిరుమలయ్య తిప్పేస్వామి అనేకమంది బహుజనసమాజ్ పార్టీనాయకులుజిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## బొమ్మనహాల్‌లో ఉద్రిక్తతల నడుమ ఎంపీటీసీ నామినేషన్లు

– గోవిందవాడలో పోటాపోటీగా తెదేపా, వైకాపా అభ్యర్థుల ఊరేగింపులు

**బొమ్మనహాల్, అక్టోబర్ 22 మనం న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు గురువారం జోరుగా సాగింది. నామినేషన్ల దాఖలుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కార్యాలయ పరిసరాలు సందడిగా మారాయి. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో పోటాపోటీ వాతావరణం నెలకొనడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్నికల అధికారులు గోపాల్ నాయక్, భాస్కర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రానికి మండలవ్యాప్తంగా మొత్తం 47 నామినేషన్లు దాఖలయ్యాయి. గోవిందవాడలో పోటాపోటీఊరేగింపులు...గోవిందవాడ-1 ఎంపీటీసీ స్థానానికి తెదేపా, వైకాపా అభ్యర్థులు ఒకే సమయంలో భారీ ఊరేగింపులతో నామినేషన్లు వేసేందుకు రావడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరువర్గాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఏం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తమైంది. పరిస్థితిని గమనించిన ఎస్సై నబి రసూల్ ఆధ్వర్యంలోని పోలీసులు అప్రమత్తమై, ఎలాంటి ఘర్షణలు జరగకుండా చర్యలు చేపట్టారు. ముందుగా తెదేపా అభ్యర్థి పి. సోమనాథ్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పోలీసుల అనుమతితో వైకాపా అభ్యర్థి శాంతిమూర్తి నామినేషన్ వేశారు. పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ఇరువర్గాల మధ్య పెను ఘర్షణ తప్పింది. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించారు.

## మండలంలో ముమ్మరంగా ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ... రెండు రోజుల్లో 71 నామినేషన్లు దాఖలు

**కణేకల్, అక్టోబర్ 22 మనంన్యూస్ :** మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా వివిధ పార్టీల నుండి మరియు స్వతంత్ర అభ్యర్థులనుంచి మొత్తం 71నామినేషన్లు దాఖలైనట్లు డిప్యూటీ ఎంపీడీఓ వై. సేక్షవలి ప్రకటనను విడుదల చేశారు.అక్టోబర్ 21 మరియు 22 తేదీలలో జరిగిన నామినేషన్ల వివరాలను ఆయన వెల్లడించారు.టీడీపీ తరఫున మొదటి రోజు 1, రెండవ రోజు 28 కలిపి మొత్తం 29 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసీపీ తరఫున మొదటి రోజు 3, రెండవ రోజు 27 కలిపి మొత్తం 30 నామినేషన్లు నమోదయ్యాయి. జనసేన పార్టీ నుండి మొదటి రోజు ఎలాంటి నామినేషన్లు లేనప్పటికీ, రెండవ రోజు 5 నామినేషన్లు దాఖలయ్యాయి. బీజేపీ పార్టీ తరఫున రెండవ రోజు 3 నామినేషన్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు మొదటి రోజు 4 నామినేషన్లు వేశారు. మొత్తంగా రెండు రోజుల్లో వివిధ పార్టీల నుండి మరియు ఇండిపెండెంట్ అభ్యర్థుల నుండి 71 నామినేషన్లు అందినట్లు అధికారిక నివేదిక స్పష్టం చేస్తోంది. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ వై. సేక్షవలి మాట్లాడుతూ, అభ్యర్థులందరూ

| Party / Election Type | 21-10-2026 Day-1 | 22-10-2026 Day-2 | Total Nominations |
|---|---|---|---|
| TDP | 1 | 28 | 29 |
| YCP | 3 | 27 | 30 |
| Jana Sena (JSP) | 0 | 5 | 5 |
| BJP | 0 | 3 | 3 |
| Independent | 4 | 0 | 4 |
| TOTAL | 8 | 63 | 71 |

ఎన్నికల నిబంధనల ప్రకారమే నామినేషన్లు వేసుకోవాలని సూచించారు. ఎలాంటి నిబంధనల ఉల్లంఘనకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన అభ్యర్థులను కోరారు.

# కమలం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలి

– 16వ వార్డులో రజియా బేగం విస్తృత ప్రచారం



**ధర్మవరం అక్టోబర్ 21 మనంన్యూస్** : ధర్మవరం పట్టణంలోని 16వ వార్డులో రజియా బేగం వార్డులో పర్యటిస్తూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పరిశె సుధాకర్‌ను సైకిల్ గుర్తుపై, కౌన్సిలర్ అభ్యర్థిని కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిం చాలనిఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు జమీర్,బిజెపి,తెలుగుదేశం,జనసేన,పార్టీలకుచెందిన నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ అభ్యర్థిగా రంగారెడ్డి నామినేషన్



**చిలమత్తూరు, అక్టోబర్ 22, మనంన్యూస్** : చిలమత్తూరు జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థిగా ఎంపికైన ఆ పార్టీ మాజీ కన్వీనర్, ప్రస్తుత కో ఆర్డినేటర్ పెద్దన్నపల్లి రంగారెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పుట్టపర్తిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ సురేంద్రబాబుతోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బాలకృష్ణకు, పార్టీ అధిష్టానానికి రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అందులో తనకూ భాగస్వామ్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. చిలమత్తూరు మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## కనగానపల్లి ఎంపీటీసీ దాసరి పార్వతి నామినేషన్



**ధర్మవరం(కనగానపల్లి),అక్టోబర్ 22,మనంన్యూస్** : కనగానపల్లి ఎంపీటీసీ దాసరి పార్వతి తెలుగుదేశం పార్టీ తరఫున మండల పరిషత్ నారాయణంలో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు, ములుగూరు సంజీవ రాయుడు, బిల్లే భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు.

## చిలమత్తూరులో రెండో రోజు 29 నామినేషన్లు

**చిలమత్తూరు, అక్టోబర్ 22, మనంన్యూస్** : స్థానిక సంస్థలఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ స్థానాలకు చిలమత్తూరు మండలంలో గురువారం 29 నామినేషన్లు వచ్చినట్లుస్థానిక ఎంపీడీఓహరికృష్ణ బాలాజీఒక ప్రకటనలో తెలిపారు. అందులోటీడీపీ తరుపున 13,వైయ్యస్సార్ సీపీ 13,జనసేనపార్టీ 1,సిపియం1,ఇండిపెండెంట్‌క్యాండిడేట్ ఒకనామినేషన్‌దాఖలు చేసినట్లు తెలిపారు.




# 59 నామినేషన్లు దాఖలు...!

– టీడీపీ నుంచి అత్యధికంగా 22.. రేపు సాయంత్రం 5 గంటల వరకు గడువు



**ధర్మవరం అక్టోబర్ 22 మనంన్యూస్** : నామినేషన్ల దాఖలు ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 59 నామినేషన్లు స్వీకరించినట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మణ నాయక్, ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. పార్టీల వారీగా వైఎస్సార్‌సీపీ నుంచి 9, తెలుగుదేశం పార్టీ నుంచి 22, బీజేపీ నుంచి 2, జనసేన నుంచి 3, కాంగ్రెస్ నుంచి 1, బీఎస్పీ నుంచి 1 నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు. నామినేషన్ల దాఖలుకు శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. నామినేషన్ల దాఖలులో టీడీపీ,బీజేపీనాయకులుచురుగ్గా పాల్గొన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు నామి నేషన్లు సమర్పించేందుకు ఆసక్తి చూపారు. నామినేషన్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి లక్ష్మణ నాయక్, ఎంపీడీవో వెంకటేష్ పర్యవేక్షించారు. కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటు





చేసుకోకుండా సీఐ సతీష్‌కుమార్, రూరల్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరంతరం పర్యవేక్షిస్తూ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలాచర్యలు తీసుకున్నారు. అన్ని పార్టీల నాయ కులు, కార్యకర్తలు ప్రశాంత వాతావరణంలో తమ అభ్యర్థుల నామినేషన్లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్ చౌదరి, మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జి హరీష్‌బాబుతో పాటు టీడీపీ, బీజేపీ,జనసేననాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరందుకున్న స్థానిక ఎన్నికల రాజకీయం..

మురడి నుంచి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఎం. వన్నూరప్ప నామినేషన్ దాఖలు

**డి. హీరేహాళ్, అక్టోబర్ 22 (మనంన్యూస్)** : స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. మండల పరిధిలోని ప్రతిష్టాత్మక మురడి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున ఎంపీటీసీ స్థానానికి ఎం. వన్నూరప్ప గురువారం అధికారికంగా తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. జరిగే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఆయన బరిలోకి దిగుతుండటంతో స్థానిక రాజకీయాల్లో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. నామినేషన్ పత్రాల దాఖలు సందర్భంగా మురడి గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. భారీ సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు వన్నూరప్పకు ఘనంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు టీడీపీ అభ్యర్థి విజయం ఎంతగానో దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వన్నూరప్ప నామినేషన్‌తో నియోజ కవర్గంలో ఎన్నికల సందడి తారాస్థాయికి చేరింది.



# స్పీడ్ పెంచిన 'ఫ్యాన్',,, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో ప్రచారం



- అడుగడుగునా రమేష్ గౌడ్‌కు నీరాజనం
- మా ఓటు మీకేనంటూ.. అప్యాయతగా పలుకరిస్తున్న ప్రజలు
- దర్గాలో ప్రత్యేక దువా చేసిన మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

**అనంతపురం, అక్టోబర్ 22 మనం న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. ఎక్కడికెళ్లినా ప్రజలు ఆప్యాయతతో అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు. ప్రజలతో మమేకమవుతూ రమేష్ గౌడ్ ముందుకెళ్తున్నారు. తనకు మేయర్‌గా ఒక అవకాశం కల్పించాలని అభ్యర్థిస్తున్నారు. దీనికి ప్రజలు కూడా మా ఓటు మీకే.. నాయనా.. అంటున్నారు. మీ ఇంటి బిడ్డను నన్ను ఆశీర్వదించాలని ఓటర్లను రమేష్ గౌడ్ వేడుకుంటున్నారు. దర్గాలో ప్రత్యేక దువా చేసిన మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ : నగరంలోని పాతూరు శ్రీ సయ్యాదా మాసుమా బీబీ సాహెబ్ దర్గాలో ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పాల్గొన్నారు. దువా కార్యక్రమం అనంతరం వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, 13వ డివిజన్ వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిలర్ బాషాతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. నగర అభివృద్ధి కోసం వైసీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముస్లిం మైనారిటీ నాయకులు రమేష్ గౌడ్ నాయకత్వానికి మద్దతు తెలిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ వసీం, వైసీపీ నాయకులు ఏకేఎస్ ఫయాజ్, రిజ్వాన్, ఏడీసీసీ మాజీ బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, 13వ డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి సి.రమేష్, 9వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ప్రజలను కలిసిన అభ్యర్థులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. మురుగు నీటి సమస్యలు, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం తదితర స్థానిక అవసరాలపై స్థానికులు అభ్యర్థి రమేష్‌కు వివరించారు. ప్రచారంలో భాగంగా కార్యకర్తలు ఓటర్లను 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ, మేయర్ అభ్యర్థి రమేష్, కార్పొరేటర్ అభ్యర్థి రాధా విజయం కోసం పూర్తి స్థాయి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు రాజశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోపాల్, లోకేష్ రెడ్డి, మక్బూల్, జిలాన్, షామీర్, ఫరీద్, గౌస్ పీర్, సాధిక్, మోహన్, బుడాన్, సీపీఐ నాయకుడు గోల్డ్ బాషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 61వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మాలపాటి వాసంతిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ఇంటింటికి తిరుగుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, 61వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిమాలపాటివాసంతి గెలిపించాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపిస్తే అనంతపురం అభివృద్ధికి కృషిచేస్తామని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాసులు, వైసీపీనాయకులువెంకటేష్,మహిళలు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రశాంతంగా కొనసాగిన రెండవ రోజు ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ



- రెండవ రోజు ఎక్కువ శాతం నమోదైన నామినేషన్లు
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు
- కొర్రపాడు ఎంపీటీసీ స్థానానికి టిడిపి, జనసేన నామినేషన్లు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 22, మనంన్యూస్:**
ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ రద్దీగా కొనసాగిందని అధికారులు వెల్లడించారు, మొదటి రోజు కంటే రెండవ రోజు అధిక సంఖ్యలో నామినేషన్ల పర్వం కొనసాగిందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. మొదటి రోజు నామినేషన్లు ఎంత ప్రశాంతంగా జరిగాయో, రెండవ రోజు కూడా అలాగే జరిగాయని ఎన్నికల అధికారులు వెల్లడించారు, పోలీసుల బందోబస్తు కారణంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయని అధికారులు పేర్కొన్నారు,రెండవ రోజు దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి: టిడిపి - 25,వైసిపి-22,జనసేన-02,కమ్యూనిస్టులు -05 ,ఇతరులు-02 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల అధికారులు తెలియజేశారు.కొర్రపాడు పంచాయతీలో జనసేన, టిడిపి మధ్య కోల్డ్ వార్ నడుస్తుందన్న విషయం ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు సమర్పించేంతవరకు ఎవ్వరికీ అంతుచిక్కని మిస్టరీగా ఉంది అని మండల జనసేన కార్యకర్తలు, కార్యకర్తలుఅనేకరకాలుగా మాట్లాడుకుంటున్నా పరిస్థితి బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు పంచాయతీలో చోటు చేసుకుందని మండల వ్యాప్తంగా రకరకాల ఊహాగానాలకు తెరలేసేందుకుఇది ఒక నిదర్శనమని చర్చించుకుంటున్నారు.



# తాడిమర్రి జడ్పీటీసీ అభ్యర్థిగా సాకే కుళ్ళాయప్ప నామినేషన్

### బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి



**తాడిమర్రి (బత్తలపల్లి), అక్టోబర్ 22 మనంన్యూస్ :**
శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం, తాడిమర్రి మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా బహుజన్ సమాజ్ పార్టీ (బీస్పీ ) తరపున సాకే కుళ్ళాయప్ప గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ జడ్పీటీసీ అభ్యర్థి సాకే కుళ్ళాయప్పకు పార్టీ తరపున బీ-ఫారం అందజేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి మాల్యవంతం రాంప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.మౌలిక వసతులు కల్పిస్తా...ఈ సందర్భంగా సాకే కుళ్ళాయప్ప మాట్లాడుతూ, తాడిమర్రి మండల ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పేద ప్రజల హక్కుల పరిరక్షణకు, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడానికి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన ఆశయమని తెలిపారు. రాజకీయాలు పదవుల కోసం కాకుండా ప్రజాసేవ కోసం ఉండాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తాడిమర్రి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా బహుజనుల హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. తాడిమర్రి మండల ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై వేసి, సాకే కుళ్ళాయప్పకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అమరాపురంలో రెండవరోజు ప్రశాంతంగా నామినేషన్ల పర్వం

- 45 నామినేషన్లు కాంగ్రెస్ 10 వైఎస్ఆర్సీపీ 19 టిడిపి 15 స్వతంత్ర 01
- ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి సయ్యద్ హాఫిజుల్లా

**అమరాపురం, అక్టోబర్ 22,మనంన్యూస్:**
నవంబర్ 3న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా అమరాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రెండవరోజైన గురువారం మొత్తం 45మంది అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించినట్లు అమరాపురం మండలం ఎన్నికల అధికారి సయ్యద్ హాఫిజుల్లా తెలిపారు. వీటిలో కాంగ్రెస్ 10,వైఎస్ఆర్ కాంగ్రెస్ 19,టిడిపి 15,స్వతంత్ర 01 మొత్తం 45 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు అయన వివరించారు. నామినేషన్ల స్వీకరణ నేడు శుక్రవారం ముగుస్తుందని ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి తెలిపారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఈ తలెత్తకుండా స్థానిక ఎస్ఐ ఎస్. వలీబాష ఆధ్వర్యంలో తన పోలీసు సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ డి. రామారావు, డెప్యూటీ ఎంపీడీఓఎంఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవ నా విజయానికి దోహదపడుతుంది...!

### 35వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి జోరుగా ప్రచారం...





**ధర్మవరం అక్టోబర్ 22 మనం న్యూస్ :**
ప్రజలకు గతంలో నా భార్య కోటిరెడ్డి సుజాత మున్సిపల్ కౌన్సిలర్ గా పరిపాలన అందించిన సమయంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు సుపరిపాలన అందించిన మార్గదర్శకాలే నేడు నా విజయానికి దోహదపడతాయని కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కోటిరెడ్డి బాలిరెడ్డి వ్యాఖ్యానించారు. ధర్మవరం పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 35వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. వార్డులోని ప్రజలను కలుస్తూ, తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గతంలో ఇదే వార్డు నుంచి కోటిరెడ్డి సుజాత రెండుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో కోటిరెడ్డి బాలిరెడ్డి ప్రజలతో మమేకమవుతూ, వారి ఆదరణ పొందేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారానికి వస్తున్న ఆయనకు వార్డు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు.ఈ సందర్భంగా కోటిరెడ్డి బాలిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమరాపురం కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థిగా రంగారెడ్డి తన నామినేషన్ దాఖలు



**అమరాపురం, అక్టోబర్ 22,మనంన్యూస్:**
నవంబర్ 3న జరగనున్న జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా అమరాపురం మండలం కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా ఉప్పర్లపల్లి రంగారెడ్డి గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచె రువులోని జడ్పీ కార్యాలయంలో తన నామినేషన్ ను దాఖలు చేసినట్లుకాంగ్రెస్ నాయకులు తెలిపారు.నేటి నుండి అమరాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంనకు శ్రీకారం చుట్టనున్నట్లు జడ్పీటీసీ అభ్యర్థి రంగారెడ్డి తెలిపారు.

# మడకశిరలో రెండవ రోజు 17ఎంపీటీసీ స్థానాలకు 39నామినేషన్లు దాఖలు

### - ఎన్నికల రిటర్ని ంగ్ అధికారి ప్రసాద్ రావు



**మడకశిర, అక్టోబర్ 22,మనంన్యూస్:**
నవంబర్ 3న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా మడకశిర మండలంలోని 17 ఎంపీటీసీ స్థానాలకు రెండవ రోజైన గురువారం వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులనుండి నుండి మొత్తం 39 నామినేషన్లను స్వీకరించినట్లు ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి జి. ప్రసాద్ రావు తెలిపారు.ఈసందర్భంగా అయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ 10,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 19,టిడిపి 09,ఇతర పార్టీకి చెందిన 01మొత్తం 39 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి వివరించారు. నేడు శుక్రవారం నామినేషన్లు స్వీకరణకు గడువు ముగుస్తుందన్నారు.

# రెండవ రోజు 34 నామినేషన్ల దాఖలు



**చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 22 మనంన్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఇరు పార్టీల అభ్యర్థులు రెండవ రోజు మొత్తం 34 నామినేషన్లు దాఖలు చేయటం జరిగింది. ఇందులో తెలుగుదేశం పార్టీ 19, వైఎస్ఆర్సిపి 13, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయటం జరిగింది. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్య నారాయణకు అందజేయడం జరిగింది. నామినేషన్ల దాఖలు నేపథ్యంలో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

# చిలమత్తూరు వైయ్యస్సార్ సీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా పురుషోత్తమరెడ్డి

**చిలమత్తూరు, అక్టోబర్ 22, మనం న్యూస్ :**
చిలమత్తూరు జడ్పీటీసీ వైయ్యస్సార్ సీపీ అభ్యర్థిగా పురుషోత్తమరెడ్డి గురువారం పుట్టపర్తిలో నామినేషన్ దాఖలు చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, వైయస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# దర్గా, హోన్నూరులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లు



**బొమ్మనహాల్ అక్టోబర్ 22 మనంన్యూస్:** మండల పరిధిలోని దర్గా హోన్నూరు గ్రామంలోని రెండు ఎంపీటీసీ స్థానాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి ఎంపీటీసీ స్థానానికి కే. రామాంజనేయులు, రెండో ఎంపీటీసీ స్థానానికి పి. ముత్యాలప్ప నామినేషన్లు సమర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి ఎంసీహెచ్ రాజకుమార్, మండల కన్వీనర్ ఆర్. రామాంజనేయులు ఎంపికైన అభ్యర్థులకు పార్టీ తరపున బి ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండల పరిషత్ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీటీసీ కొనకొండ్ల రామకృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు బడికె వన్నూరుస్వామి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. వన్నూరుస్వామి, కే. వన్నూరుస్వామి, నాగరాజు, దేవన్న, నాగేంద్ర, వన్నేష్, మొండి వన్నూరుస్వామి, బంగి వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ అభ్యర్థిగా రాజకుమార్ నామినేషన్



**బొమ్మనహాల్, అక్టోబరు 22, మనంన్యూస్:** మండలంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడి స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజకుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆయన తన అభ్యర్థిత్వాన్ని అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యలపరిష్కారమేలక్ష్యంగాముందుకుసాగుతామనినాయకులు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు చురుకుగా వ్యవహరిస్తూ, అభ్యర్థి విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో బొమ్మనహాల్ మండలవైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీమండలకన్వీనర్ రామాంజనేయులుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అభ్యర్థి రాజకుమార్ నామినేషన్ దాఖలు చేయడంతో మండలంలో ఎన్నికల సందడి నెలకొంది.

## రెండవ రోజు జోరుగా నామినేషన్ల ప్రక్రియ

**బొమ్మనహాళ్, అక్టోబర్ 22 మనంన్యూస్** : మండల వ్యాప్తంగా ఎన్నికల నామినేషన్ల పర్వం రెండవ రోజు కూడా అత్యంత ఉత్సాహంగా కొనసాగినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేసేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు. నేడు ఒక్కరోజే మండల వ్యాప్తంగా మొత్తం 47 నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు అధికారికంగా తెలిపారు. పార్టీల వారీగా నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైయస్సార్‌సీపీ): 20తెలుగుదేశం పార్టీ (టీడీపీ): 24జనసేన పార్టీ: 02ఇండిపెండెంట్ (స్వతంత్రులు): 01నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు అధికారులు స్పష్టం చేశారు.




# సికేపల్లి టీడీపీ నేతలపై ఇంచార్జ్ సీఐ దాడి

- ఉదయం 7.30 గంటలకే వైసిపి అభ్యర్థులు నామినేషన్ కేంద్రంలోకి అనుమతి
- టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు సిద్ధం
- సంఘటనపై నాయకులు, కార్యకర్తలతో చర్చించిన పరిటాల సునీతమ్మ , ఎంఎస్ రాజు
- ఎస్పీతో మాట్లాడిన ఎమ్మెల్యే సునీతమ్మ, ఎంఎస్ రాజు





**చెన్నేకొత్తపల్లి ,అక్టోబర్ 22 మనం న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా విధులు లో ఉన్న చెన్నేకొత్తపల్లి ఇన్ ఛార్జి సీఐ ఇస్మాయిల్ అత్యుత్సాహం ప్రదర్శించారు. నామినేషన్ కేంద్రాలకు దూరంగా ఉన్న టీడీపీ నేతలపై లాఠీలతో దాడి చేశారు. అదే సీఐ ఉదయం 7.30 గంటలకే నామినేషన్ కేంద్రాల్లోకి వైసీపీ అభ్యర్థులను అనుమతించడంతో పాటు సీఐ వారితో కరచాలనం చేస్తూ చనువుగా ప్రవర్తించారు అని టిడిపి వారు ఆరోపించారు. మరోవైపు పుట్టపర్తిలో పని చేస్తున్న న్యామద్దల గ్రామానికి చెందిన హోంగార్డ్ నాగేంద్ర బంధువు నామినేషన్ వేసేందుకు రాగా ఆ సమయంలో టీడీపీ నేతలు అక్కడ ఉండకుండా చెదరగొట్టే ప్రయత్నం చేశారు. వారు తమ పార్టీ నాయకుల నామినేషన్ కు వచ్చామని చెబుతున్నా వినకుండా విచక్షణారహితంగా లాఠీలతో చితకబాదారు. దీంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు ఆందోళనకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు అక్కడికి చేరుకున్నారు. టీడీపీ నేతలతో మాట్లాడగా. సీఐ, ఎస్ఐ వ్యవహరించిన తీరు గురించి వివరించారు. దీంతో ఎమ్మెల్యే సునీతమ్మ నేరుగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఫోన్ చేశారు. తమ పార్టీ నాయకులు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ప్రశాంతంగా ఉన్న చోట ఇలా సీఐ దాడి చేశారని ఫిర్యాదు చేశారు. ఎస్పీ సతీష్ కుమార్ దీనిపై స్పందిస్తూ. సీఐ, హోంగార్డుల మీద చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో టీడీపీ నేతలు శాంతించారు. వైసీపీ నాయకులు నామినేషన్ వేయడంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని. స్వేచ్ఛగా వేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కానీ ప్రశాంతంగా ఉన్న చోట టీడీపీ నేతలపై పోలీసులు వారి స్వప్రయోజనాల కోసం దాడులు చేయడం ఏంటని నిలదీశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని ఆమె స్పష్టం చేశారు

## దర్గా హొన్నూరులో ఎంపీటీసీ స్థానానికి ఆనంద్ నామినేషన్



**బొమ్మనహాల్, అక్టోబరు 22,మనంన్యూస్:** మండల పరిధిలోని దర్గా హొన్నూరు గ్రామంలో రెండో ఎంపీటీసీ స్థానానికి హెచ్. ఆనంద్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాల్ నాయక్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి తిమ్మరాజు, బొమ్మనహాల్ జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేందర్, మాజీ సర్పంచ్ వై. కేసప్ప, చౌకధరల దుకాణం నిర్వాహకుడు వి.ఎల్.రామాంజనేయులు, తెలుగుదేశంపార్టీ నాయకులుకుమ్మరి వన్నూరప్ప, రామస్వామి, చెన్నప్ప, ముక్కన్న, సంతోష్, రాకేష్, రాజప్పపాల్గొన్నారు.

## గుడిబండలో 36 నామినేషన్లు దాఖలు

**గుడిబండ అక్టోబర్ 23 మనం న్యూస్** : గుడిబండ మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీటీసీ స్థానాలకు 36 మంది నామినేషన్లను దాఖలు చేశారు. మండల వ్యాప్తంగా 13 పంచాయితీలకు సంబంధించి వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ 14, వైకాపా 14, జనసేన 1, ఇందిరా కాంగ్రెస్ 7మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు ఉదయం 10 గంటల నుండిసాయంత్రం 6గంటల వరకుకొనసాగింది. ఆయా పంచాయతీలకుసంబంధించిన గ్రామ కార్యదర్శిలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ రాజశేఖర్ గుడిబండ ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా సంయుక్త కలెక్టర్

**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 22 మనంన్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జెడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికలు - 2026కు సంబంధించి పెద్దపప్పూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియను జిల్లా సంయుక్త కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటన, నోటీస్ బోర్డు ఏర్పాటు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సమస్యలు, తదితర వివరాలను జిల్లా



సంయుక్త కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమయానికి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి భద్రత సమస్యలు రాకుండా చూడాలన్నారు. నామినేషన్ల చివరి రోజు చివరి సమయంలో ఇబ్బందులు రాకుండా పటిష్ట జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏమైనాసమస్యలు ఉన్నాయా అంటూ ఆర్ఓ,పోలీసులను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, ఎంపీడీవో పెద్దపప్పూరు, డిఎం మార్క్ఫెడ్ మరియు ఎన్నికల అధికారి పెన్నేశ్వరి, తహసీల్దార్ బాలాజీ రాజు, ఎన్నికల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు

## నార్పల జడ్పీటీసీ అభ్యర్థిగా అంకె ఈశ్వరయ్య

**అనంతపురం అక్టోబర్ 22 మనంన్యూస్ :** నార్పలమండలంజనసేన పార్టీ జడ్పిటిసిఅభ్యర్థిగాకంకేశ్వరయ్య గురువారంనామినేషన్‌దాఖలు చేశాడు. అంకె ఈశ్వరయ్య అనంతపురం జనసేనపార్టీ జిల్లాఉపాధ్యక్షుడుగాపార్టీలో చురుకైన నాయకుడిగా గుర్తింపు ఉంది. జిల్లా అధ్యక్షుడు టి.సి.వరుణ్‌తోకలిసి గురువారం అనంతపురంలోని స్థానిక జడ్పీకార్యాలయంలో నామినేషన్‌వేశారు. జనసేనపార్టీ జిల్లాఅధ్యక్షులు టీసీ వరుణ్‌తోపాటు శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త సాకేమురళీకృష్ణ,జనసేననాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నామినేషన్ల వేళ పోలీసుల పహారా.. ప్రశాంతంగా రెండో రోజు ప్రక్రియ

**-ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో పటిష్ట భద్రత..**
**- సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా..!**

**పుట్టపర్తి అక్టోబర్ 22, మనం న్యూస్ :** ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల రెండో రోజు ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ నేతృత్వంలో నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. కేంద్రాల పరిసరాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తూ, ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా





అధికారులు చర్యలు చేపట్టారు.నామినేషన్ కేంద్రాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా కొనసాగిస్తున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించి నామినేషన్ల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# ఎమ్మెల్యే అమిలినేని సమక్షంలో 13 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

**కళ్యాణదుర్గం అక్టోబర్ 22 మనం న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి వైసీపీకి ఎదురు దెబ్బలు తగులుతునే ఉన్నాయి.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని రోజు రోజు వైసీపీని వీడే వారి సంఖ్య పెరుగుతోంది.. గురువారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కురాకులతోట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల వన్నూరుస్వామి, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో 13 వైసీపీ కుటుంబాలు బళ్లారి ప్రభాకర్, గేన్నెర్ల మూర్తి, రాచగొర్ల మోహన్ గేన్నెర్ల నాగేంద్ర, గేన్నెర్ల మూర్తి, వెలుగు మోహన్, దాసరి హనుమంతరాయుడు, చీర్ల నారాయణ, జీవిమాను గోవిందరాజులు, మేకల వెంకటేషులు, నగరదొన ప్రకాష్, జీవిమాను వెంకటరమణ, గేన్నెర్ల తిరుమలేష్ లు వైసీపీకి గుడ్ బై చెప్పి ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.ప్రతి



ఒక్కరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిలించేందుకు కృషి చేయాలని వారికి దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.

## టీడీపీ జెడ్పిటిసి అభ్యర్థిగా జి.ప్రభావతి ఎంపిక

**కుందుర్పి , అక్టోబర్ 22 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్ర బాబు ఆశీస్సులతో పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, పార్టీ కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతూ, పసుపు జెండా గౌరవాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు జి.ధనుంజయ వారి సేవలను గుర్తించి, వారి మరదలు అయిన ప్రభావతికి మండల జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరం. దింతో టిడిపి మండల కన్వీనర్ ధనుంజయ ఎమ్మెల్యే అనిల్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తద్వారా
ఈ అవకాశం కేవలం ఒక కుటుంబానికి దక్కిన గౌరవం మాత్రమే కాదు ఆ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు దక్కిన గుర్తింపు అని వివరించారు. కుందుర్పి మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాంని ధీమా



వ్యక్తంచేశారు.ప్రజల ఆశీస్సులు,, కార్యకర్తల అండదండలు, నాయకత్వం యొక్క ప్రోత్సాహంతో జి.ప్రభావతి వారిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. మన అభ్యర్థి ప్రభావతి మన బలం తెలుగుదేశం పార్టీ...మన స్ఫూర్తి ధనుంజయ వారి సేవలు మనకు అండగా ఎమ్మెల్యే వారి ఆశీస్సులు.వున్నాయని అన్నారు. 2019లోనే ధనుంజయ టిడిపి జడ్పిటిసి ఎన్నికల్లో బరిలో నిలిచారని కాని అప్పటిలో టిడిపి రాష్ట్ర అధినేత చంద్రబాబు ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు బహిష్కరించాలని ఆదేశించగా , జడ్పిటిసి అభ్యర్థిగా ధనంజయ ప్రచారం చేయలేదని. కానీ ధనుంజయ 12,000లం పై చిలుకుగా ప్రజల ఓట్లను సంపాదించు కోగలిగడం విశేషంగా చెప్పవచ్చు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం నైరుతి రెడ్డి

**గుంతకల్లు, అక్టోబర్ 23 మనం న్యూస్ :** ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేస్తున్నది. వైసిపిఅభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్ వేయకుండా పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నది ఇంత దారుణమైన పరిస్థితిలో మునిపెన్నడూ లేవని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఎంపీటీసీల



నామినేషన్ లో ప్రక్రియ రెండో రోజు సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థులను ఎంపీడీవో కార్యాలయం వద్దకు రాకుండా అడ్డుకుంటున్నారని నామినేషన్ పత్రాలు చింపి పరవేస్తున్నారని ఆరోపించారు. ఇంతటి దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆమె ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా వైసిపిఅభ్యర్థులు నామినేషన్ వేయకుండా అడ్డుపడడం ప్రజాస్వామ్యానికి తీరని మచ్చా అన్నారు.

# ప్రచారంలో 24 వార్డు టీడీపీ అభ్యర్థి పార్వతి రామన్న ముందంజ

**కళ్యాణదుర్గం అక్టోబర్ 22 మనం న్యూస్ :** స్థానిక సంస్థ మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా పట్టణంలోని 24వార్డ్ ( కోట వీధి) టిడిపి అభ్యర్థి ఎస్ పార్వతి రామన్న ప్రచార జోరు ఊపందుకుంది. గడపగడపకు వెళ్లి ఓటర్ మహాశయులను తమ అమూల్యమైన ఓటు ను



సైకిల్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. అనంతరం అభ్యర్థి పార్వతి రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన ప్రస్తుత కూటమి పాలన ముఖ్యంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మన పట్టణ నియోజకవర్గానికి చేస్తున్న మంచి అభివృద్ధి కార్యక్రమాలు గురించిప్రజలకు వివరించారు.

# ప్రశాంతంగా జరిగిన జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్లు



**శింగనమల అక్టోబర్ 22 మనం న్యూస్ :** సింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెండవ రోజు ప్రశాంతంగా ఎంపీటీసీ జడ్పిటిసి నామినేషన్లు ఎన్నికలు జరిగినట్లు ఆరో ఓ ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలితమ్మ తెలిపారు సోదనపల్లి గ్రామపంచాయతీ నుండి తెలుగుదేశం పార్టీ నుండి ఎంపీటీసీ ఎంపీపీ అభ్యర్థిగా పేట తులసి నామినేషన్ వేయడం జరిగింది నామినేషన్ దాఖలు అయినట్లు ఆర్వో ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలితమ్మ ఏ ఈ ఆర్ ఓ ఎంపీడీవో భాస్కర్ తాసిల్దార్ పి శేషారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కదిరిలోప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్లు

**కదిరి అర్బన్ అక్టోబర్ 22 మనం న్యూస్:** కదిరి రూరల్ మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం రెండవ రోజు టిడిపి వైసిపి ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్లను స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రశాంతంగా వేశారు. మండలంలో పది ఎంపిటిసి స్థానాలకు గాను టిడిపి 21 మంది వైసీపీ 18 మంది అభ్యర్థులు మొత్తం 39 నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# విద్యార్థిని కళావతికి ఆర్థిక చేయూత

**- పదో తరగతి మార్కుల జాబితా, టీసీ అందజేత**

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 22:**
ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు కొనసాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థిని సి.వి. కళావతికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాదిక్ బేగ్ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. సి.వి. శ్రీనివాసులు కుమార్తె సి.వి. కళావతి ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ పదో తరగతి పూర్తి చేసింది.



అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా పాఠశాలకు సంబంధించిన బకాయిలు చెల్లించడం, పదో తరగతి మార్కుల జాబితా, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురైనట్లు తెలిసింది. విద్యార్థిని పరిస్థితిని తెలుసుకున్న ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాదిక్ బేగ్ స్పందించారు. విద్యార్థిని చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం పాఠశాల నుంచి పొందిన పదో తరగతి మార్కుల జాబితా, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్‌ను గురువారం విద్యార్థిని సి.వి. కళావతికి అందజేశారు. తన చదువు కొనసాగించేందుకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడంతో పాటు పదో తరగతి మార్కుల జాబితా, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ పొందేందుకు సహకరించిన సాదిక్ బేగ్‌కు విద్యార్థిని కళావతి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ సేవే నా లక్ష్యం... మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి మఠం రామ శ్రీ లక్ష్మి



**కదిరి అర్బన్ అక్టోబర్ 22 మనం న్యూస్:** కదిరి మున్సిపాలిటీ చైర్మన్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా రామ శ్రీ లక్ష్మి మఠం బ్లాక్ బోర్డ్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలంటూ ఆమె తెలిపారు. కదిరి పట్టణ ప్రజల సమాజసేవే నా లక్ష్యం అంటూ ప్రజలకు తమ ఓటు ను బ్లాక్ బోర్డ్ గుర్తుకు వేయాలంటూ ప్రచారాన్ని గురువారం ముమ్మరం చేశారు. సాంప్రదాయ హిందూ కుటుంబ నేపథ్యం కలిగిన విద్యావంతురాలు రామ శ్రీ లక్ష్మి మఠం కదిరి బేరిపల్లి కాలనీలో పుట్టి పెరిగిన సాంప్రదాయ హిందూ నాయి బ్రాహ్మణ కుటుంబానికి చెందిన విద్యావంతురాలు రామ శ్రీ లక్ష్మి మఠం ప్రస్తుతం కదిరి ఇందిరా కాలనీలో నివసిస్తున్నారు. శ్రీ స్వర్ణ మెడికల్స్ యజమాని మఠం రామ మోహన్ సరస్వతీ కుమార్తె, ఆమెకదిరి వాల్మీకి విద్యాసంస్థల్లో పదవ తరగతి, కదిరి స్పేస్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తర్వాత కడప నిర్మల కాలేజీలో డిప్లమా ఇన్ ఫార్మసీ చదివి ఉన్నత విద్యావంతురాలిగా ఎదిగారు.ప్రముఖ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆస్థాన భజంత్రీ రిటైర్డ శ్రీ చిలమత్తూరు లక్ష్మీనారాయణ గారి కోడలు. కదిరి వ్యాపారవేత్త శ్రీ చిలమత్తూరు మోహన్ గాంధీ గాంధీ మొబైల్స్ సతీమణి. సాంప్రదాయ హిందూ విలువలతో పెరిగిన కుటుంబ నేపథ్యం, దేవాలయ సేవా సంబంధాలు ఉన్న ఆమె, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరించే భర్త అడుగుజాడల్లో నడుస్తూ వ్యాపార వ్యవహారాలు చూసుకుంటూ, కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ సమాజ సేవా మార్గంలో ముందుకు వస్తున్నారు. “ప్రజలకు నిజమైన సేవే నా లక్ష్యం” అనే దృఢ సంకల్పంతో కదిరి మున్సిపాలిటీ చైర్మన్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఎన్నికల అధికారి కేటాయించిన బ్లాక్ బోర్డ్ గుర్తుకు ఓటు వేయాలని కదిరి ప్రజలకు వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# గోరంట్ల ఎంపీటీసీ పోరులో పార్టీల హోరాహోరీ..

**- టీడీపీ, వైఎస్సార్సీపీకి 32 చొప్పున నామినేషన్లు.. జనసేనకు 3, బీజేపీకి ఒకటి**
**- రెండో రోజే ఊపందుకున్న నామినేషన్ల పర్వం.. నేడు చివరి గడువు.. సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**





**గోరంట్ల అక్టోబర్ 22, మనం న్యూస్:** గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది.. పల్లె పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహప్రతివ్యూహాలకు పదును పెడుతున్నాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో గోరంట్ల మండలంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఒకవైపు అభ్యర్థుల ఎంపిక, మరోవైపు నామినేషన్ల హడావుడి.. ఇంకోవైపు సీట్ల సర్దుబాట్లపై చర్చలు.. వెరసి మండలంలో ఎన్నికల సందడి నెలకొంది. ముఖ్యంగా 22 ఎంపీటీసీ స్థానాల్లో ఆధిపత్యం సాధించేందుకు ప్రధాన పార్టీలు పోటాపోటీగా పావులు కదుపుతుండటంతో గ్రామస్థాయి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. గోరంట్ల మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం టీడీపీ, వైఎస్సార్సీపీ తరఫున 32 చొప్పున నామినేషన్లు నమోదైనట్లు తెలుస్తోంది. జనసేన నుంచి మూడు, బీజేపీ నుంచి ఒక నామినేషన్ నమోదైంది. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైఎస్సార్సీపీ మధ్య సమాన సంఖ్యలో నామినేషన్లు నమోదవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాట్లు, అభ్యర్థుల ఎంపిక కూడా ఎన్నికల వేళ చర్చనీయాంశంగా మారాయి. గ్రామాల్లో పార్టీ బలం, అభ్యర్థుల వ్యక్తిగత పలుకుబడి, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశముంది. మండలంలో ఒక జడ్పీటీసీ, 22 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. రెండో రోజైన గురువారం వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు తమ ప్రతిపాదకులు, పార్టీ నాయకులు, అనుచరులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో కార్యాలయ పరిసరాల్లో ఎన్నికల సందడి కనిపించింది. అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించగా, ఎన్నికల సిబ్బంది నిబంధనల ప్రకారం వాటిని స్వీకరించి అవసరమైన వివరాలను పరిశీలించారు. నవంబర్ 3న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు కావడంతో మరింత మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉంది. చివరి రోజు ఎన్ని నామినేషన్లు దాఖలవుతాయి? ప్రధాన పార్టీల నుంచి ఎవరెవరు బరిలో నిలుస్తారు? ఎక్కడైనా పోటీ నుంచి తప్పుకునే పరిస్థితులు ఏర్పడతాయా? అన్న అంశాలపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. స్థానిక సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు, వారి ప్రతిపాదకులు, అనుమతించిన వ్యక్తులు మాత్రమే నిబంధనలకు అనుగుణంగా కేంద్రంలోకి వెళ్లేలా పర్యవేక్షణ చేపట్టారు. కార్యాలయ పరిసరాల్లో అనవసర గుమిగూడడాన్ని నియంత్రిస్తూ, అభ్యర్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల మధ్య పోటీ, అభ్యర్థుల హడావుడి నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. నామినేషన్ కేంద్రం వద్ద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. చివరి రోజు కూడా ఇదే స్థాయిలో భద్రత కొనసాగించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. పోలీసుల పర్యవేక్షణతో పాటు ఎన్నికల సిబ్బంది సమన్వయంతో నామినేషన్ల ప్రక్రియ సజావుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కమలాభాయ్‌తో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నామినేషన్ల స్వీకరణ ముగిసిన అనంతరం అభ్యర్థుల తుది జాబితాపై స్పష్టత రానుండటంతో గోరంట్ల మండలంలో రాజకీయ పోరు మరింత వేడెక్కనుంది. పార్టీల బలాబలాలు ఒకవైపు.. అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం మరోవైపు.. చివరకు పల్లె ఓటరు ఎవరి వైపు నిలుస్తాడన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

## కదిరి ప్రభుత్వ ఖాజీపై అవినీతి ఆరోపణలు..

**- బాధితులతో కలిసి నిసార్ యాసిన్ ఖాన్ విలేకరుల సమావేశం**

**కదిరి, అక్టోబర్22మనంన్యూస్:** పేద ముస్లిం మైనారిటీలకు సంబంధించిన కుల, మత, వివాహ ధ్రువీకరణ పత్రాలు, తలాక్ సర్టిఫికెట్ల జారీ విషయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కదిరిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ అంశంపై సిమ్స్ హాస్పిటల్ ఎండీ, ఎన్ వై పీ ఎస్ ఎన్ ఫౌండర్ నిసార్ యాసిన్



ఖాన్ బాధితులతో కలిసి కదిరి ఎన్ జీవో హోమ్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్ యాసిన్ ఖాన్ మాట్లాడుతూ, పేద ప్రజలు అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించాలని కోరారు. సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, పేద మైనారిటీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కదిరి తాలూకా ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్ మన్నన్‌కు సంబంధించిన ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఈ వ్యవహారంపై కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు నిసార్ యాసిన్ ఖాన్ తెలిపారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే సంబంధిత వ్యక్తిని పదవి నుంచి తొలగించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు తక్షణమే స్పందించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

# జోరు అందుకున్న వైసిపి ఎన్నికల ప్రచారం

**- వైసిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలి**
**- మాజీ ఎమ్మెల్యే అత్తార్, మక్బుల్, పూల, ఇస్మాయిల్**

**కదిరి అర్బన్ అక్టోబర్ 22 మనం న్యూస్:** కదిరి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వైస్సార్సీపీ కదిరి మున్సిపల్ ఛైర్మెన్ అభ్యర్థి అత్తార్ పర్వీన్ ,4 వ వార్డు అభ్యర్థి శ్రీజ,6 వ వార్డు అభ్యర్థి ఆర్ ఆసిఫ్ 7 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లింగాల కృపాకర్ రెడ్డి 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జబీవు ల్లా లకు, మద్దతుగా గురువారం ఆయా



వార్డులలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బుల్ అహ్మద్ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి వైసిపి పిఏసి సభ్యులు ఎస్ఎండి ఇస్మాయిల్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సాదత్ అలీ ఖాన్ లు వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు ప్రజలతో కలిసి విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా సతీమణి అత్తర్ పర్వీన్ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలు ఫ్యాన్ గుర్తు పై తమ ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. వైసీపీ మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు బాబ్జాన్ ఈ ఎన్నికల ప్రచారంలో 4,6 ,7,28 , వ వార్డు అభ్యర్థులు జంపాల శ్రీజ, ఆసిఫ్ , లింగాల కృపాకర్ రెడ్డి, జబీబుల్లా స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియలో పోలీస్ అధికారుల పాత్ర మరువలేనిది



**గుంతకల్లు, అక్టోబర్ 23 మనం న్యూస్ :** ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలో వేలాదిగా తరలివచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయం వద్దకు దూసుకుపోతున్న నేపథ్యం. అయితే డిఎస్పి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రూరల్ సీఐ రామారావు ,కసాపురం ఎస్సై, వెంకట్ స్వామి ,రూరల్ ఎస్సై బాలముని తోపాటు పోలీసులు వారిని కసాపురం రోడ్డు బ్రిడ్జి వద్ద నుంచి అడ్డుకుంటూ అడ్డుకుంటూ అదుపు చేసుకుంటూ వెళ్లారు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్త వేలాదిమంది ఉండగా వారందరినీ అదుపు చేశారు. ఎంపీడీవో కార్యాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు పడ్డ కష్టం ఇంత అంత కాదు చివరి వరకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వాగ్వాదం దిగారు. పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తెచ్చారు లేకుంటే తీవ్ర స్థాయిలో అల్లర్లు జరిగా అవకాశం లేకపోలేదు.

## ప్రచారాన్ని ఉధృతం చేసిన 23 వ వార్డు టిడిపి కౌన్సిలర్ అభ్యర్థి నీ గుమ్మనూరు పార్వతి



**గుంతకల్లు, అక్టోబర్ 23 మనం న్యూస్ :** 23 వ వార్డు టిడిపి కౌన్సిలర్ అభ్యర్థి నీ గుమ్మనూరు పార్వతి ప్రచారంలో దూసుకుపోతున్నారు గురువారం 23వ వార్డులో ఆమె ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని విస్తృత ప్రచారం చేశారు వందలాదిమంది టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆమె వెంట ఉన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మండలంలో ప్రశాంతంగా ఎంపీటీసీల నామినేషన్లు

**- పోటాపోటీగా ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్లు**



**తనకళ్ళు, అక్టోబర్22మనంన్యూస్:** -మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ ల నామినేషన్లు ప్రశాంతంగా వాతావరణంలో జరుగుతున్నాయి. మండలంలో గురువారం నాటికీ మొత్తం 39 మంది నామినేషన్లు వేయడం జరిగింది. పార్టీల వారీగా చూస్తే కంగ్రాస్ 01-టీడీపీ 16వైసీపీ 18 జనసేన 03 ఇండిపెండింట్ 01వేయడం జరిగింది అని స్థానిక ఎన్నికల అధికారి ఎంపీడీఓ రమానాయక్ తెలిపారు. అధికార ప్రతిపక్ష పార్టీలు నువ్వా నేనా అన్న రీతిలో నామినేషన్లు వేయడం జరిగితోంది అని. రేపటితో ఎంపీటీసీ ఎన్నికల సంబంధించి ముగుస్తూ ఉండడంతో రేపు భారీగా ఆశావహులు వస్తారని సమాచారం.

## ఎమ్మెల్యే కందికుంట సమక్షంలో వార్డులనుండి టీడీపీలో చేరిక

**- అభివృద్ధి చూసి చేరినట్లు నాయకులు స్పష్టికరణ**



**కదిరి, అక్టోబర్22మనంన్యూస్:** -కదిరి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో గురువారం 39, 33, 38వ వార్డులకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. 39వ వార్డు అభ్యర్థి తాత శ్రీనివాసులు, 33వ వార్డు అభ్యర్థి విజయ్ కుమార్, 38వ వార్డు అభ్యర్థి అతహర్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఖకాషా వలి, దాదాపీర్, రహమత్, షేక్ బాబ్జాన్, రమణమ్మ, షేక్ సోహైల్, నరేష్, బాబా, తౌఫిక్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులు, బూత్ ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణ

**పామిడి అక్టోబర్ 22, మనంన్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రెండో రోజు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. రెండో రోజు 15 నామినేషన్లు స్వీకరించగా, మొదటి రోజు దాఖలైన 3 నామినేషన్లతో కలిపి మొత్తం 18 నామినేషన్లు స్వీకరించినట్లు రిటర్నింగ్ అధికారి , ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా వారు వెల్లడించిన వివరాల మేరకు తెలుగుదేశం18 నామినేషన్లు దాఖలు చేసినట్టు వివరించారు. నామినేషన్ల దాఖలుకు రేపు సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరోవైపు నామినేషన్ల దాఖలులో భాజపా, తెలుగుదేశం పార్టీ నాయకులు చురుగ్గా పాల్గొన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఆసక్తి చూపారు. ఈ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి , ఎంపీడీవో పర్యవేక్షించారు. నామినేషన్ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మనోహర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరివేక్షణ చేస్తూ ఎలాంటి అల్లర్లు లేకుండా ప్రశాంతంగా నామినేషన్ ప్రక్రియ కొనసాగే విధంగా వారు దోహదపడ్డారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆయా పార్టీ నాయకులు కార్యకర్తలు తమ నామినేషన్లు అందజేశారు.





# నామినేషన్లకు పోలీసు పహారా.. గోరంట్లలో ఖాకీల నిఘా..

– రెండో రోజు ప్రశాంతంగా నామినేషన్ల పర్వం..
– సీఐ శేఖర్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు



**గోరంట్ల, అక్టోబర్ 22, మనం న్యూస్:** ఎన్నికల సందడి ఓవైపు.. పోలీసుల నిఘా మరోవైపు! నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా గోరంట్లలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల రెండో రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగింది. సీఐ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కార్యాలయ పరిసరాల్లో భద్రతా చర్యలు చేపట్టి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. అభ్యర్థులు, వారి అనుచరుల రాకపోకల నేపథ్యంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ సంయమనం ప్రదర్శించాలని సూచించారు. విధుల్లో ఉన్న పోలీసులకు సహకరించాలని, ఎలాంటి ఘర్షణలకు పాల్పడవద్దని కోరారు. ఎన్నికల వేళ అప్రమత్తతే ఆయుధంగా.. శాంతిభద్రతలే లక్ష్యంగా గోరంట్ల పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లతో నామినేషన్ల ప్రక్రియపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.

# నల్లచెరువులో వైసీపీకి షాక్.. టీడీపీలోకి కీలక నేతలు..

– మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ భర్త సహా పలువురు నాయకుల చేరిక..
– స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు



**నల్లచెరువు అక్టోబర్ 22 మనం న్యూస్ :** నల్లచెరువు మండల రాజకీయాల్లో పార్టీ మార్పులు చర్చనీయాంశంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరడం స్థానికంగా రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో గురువారం స్థానిక మండల కేంద్రంలోని గీతా మందిరంలో వీరంతా టీడీపీ కండువాలు కప్పుకున్నారు.దీంతో మండలంలో పార్టీల బలాబలాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ చేరికల ప్రభావం ఎలా ఉండబోతుందనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

**కీలక నేతల చేరికతో టీడీపీలో ఉత్సాహం:** నల్లచెరువు మాజీ ఎంపీపీ రమణారెడ్డి, జడ్పీటీసీ భర్త బసిరెడ్డి విశ్వనాథరెడ్డి, ఉబి జర్ల మాజీ సర్పంచ్ కుమారుడు సమీవుల్లా, తవళంమర్రి మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి యాదవ్, నల్లచెరువు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డితో పాటు అంజనప్ప నాయక్, చంద్ర నాయక్, మహదేవ మోహన్‌రెడ్డి, మహాదేవరెడ్డి తదితరులు టీడీపీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**స్థానిక ఎన్నికల వేళ ప్రాధాన్యం...:** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొన్న నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గ్రామస్థాయిలో పరిచయాలు, అనుచరగణం కలిగిన నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి మారడం ఆయా పార్టీల స్థానిక వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.ముఖ్యంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై దృష్టి సారించిన రాజకీయ పార్టీలకు ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.అయితే, నాయకుల చేరికలు మాత్రమే ఎన్నికల ఫలితాలను నిర్ణయించలేవని, గ్రామస్థాయిలో పార్టీకి ఉన్న ఆదరణ, అభ్యర్థుల ఎంపిక, కార్యకర్తల సమన్వయం, స్థానిక సమస్యలపై ప్రజల స్పందన కూడా కీలకంగా ఉంటాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**అభివృద్ధిపై నమ్మకంతో చేరికలు:** కూటమి ప్రభుత్వ పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేస్తున్న కృషిపై నమ్మకంతో టీడీపీలో చేరినట్లు నాయకులు వెల్లడించారు.ఆయన నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండల టీడీపీ కన్వీనర్ రాజశేఖర్‌తో పాటు మండల కమిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.మొత్తంగా, నల్లచెరువులో చోటుచేసుకున్న ఈ పార్టీ మార్పులు స్థానిక రాజకీయ చర్చకు కేంద్రబిందువుగా మారాయి.రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయన్నది ఆయా పార్టీల కార్యాచరణ ఎలా ఉండబోతోంది అనే అంశం వేచి చూడాల్సిందే.

## టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా రాజమ్మ నామినేషన్



నంబులపూలకుంట అక్టోబర్ 22 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ తరఫున జెడ్పీటీసీ అభ్యర్థిగా పి. రాజమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దండే రవి మాట్లాడుతూ, మన ఆడబిడ్డ రాజమ్మ గెలుపు కోసం మండల కేంద్ర పరిధిలోని పార్టీ కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని, అత్యధిక మెజార్టీతో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు నాయుడు ,రెడ్డప్ప , టీటీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీపీ పీఠమే టార్గెట్.. ఎంపీటీసీతో తొలి అడుగు..!

–వెంకటరమణపల్లి నుంచి కూటమి అభ్యర్థి జీనం నరేష్ కుమార్ నామినేషన్ దాఖలు



**గోరంట్ల, అక్టోబర్ 22, మనం న్యూస్:** మండల పరిషత్ అధ్యక్ష పీఠంపై గురి.. రాజకీయ ప్రస్థానంలో మరో కీలక అడుగు! గోరంట్ల మండలంలో ఎంపీపీ పదవిని లక్ష్యంగా చేసుకున్న కూటమి అభ్యర్థి, టీడీపీ జిల్లా కార్యదర్శి జీనం నరేష్ కుమార్ ఎన్నికల సమరంలోకి దిగారు. ఎంపీపీ పీఠాన్ని అధిరోహించాలంటే ముందుగా ఎంపీటీసీగా గెలవాల్సి ఉండటంతో గురువారం వెంకటరమణ పల్లి ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో మండల రాజకీయాల్లో ఆయన పోటీ ఆసక్తికరంగా మారింది. ఇటీవల పెనుకొండలోని మంత్రి కార్యాలయంలో మండల స్థాయి కూటమి నాయకుల సమక్షంలో నరేష్ కుమార్‌ను ఎంపీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గతంలో పూలేరు సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఉన్న గుర్తింపు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు కూటమి నాయకులు తెలిపారు. ఎంపీపీ అభ్యర్థిగా ఎంపికైన నరేష్ కుమార్ ఇప్పుడు ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన రాజకీయ లక్ష్యం స్పష్టమైంది. తొలుత ఎంపీటీసీగా విజయం సాధించి, ఆ తర్వాత మండల పరిషత్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలన్న వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఆయన అభ్యర్థిత్వంపై కూటమి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.మండల రాజకీయాల్లో ఎంపీపీ పీఠమే లక్ష్యంగా నరేష్ కుమార్ వేసిన ఈ తొలి అడుగు ఎంతవరకు ఫలిస్తుందో.. వెంకటరమణపల్లి ఓటర్లు ఇచ్చే తీర్పు, తదుపరి రాజకీయ పరిణామాలు నిర్ణయించనున్నాయి. ఎంపీటీసీ బరిలో మొదలైన ఈ పోటీ.. ఎంపీపీ పీఠం దిశగా సాగుతున్న రాజకీయ ప్రయాణానికి కీలక మలుపుగా మారనుందా అన్నది వేచి చూడాలి.

# ప్రచారం ముందంజలో 28 వార్డ్ వైకాపా అభ్యర్థి టైలర్ శీను



**కళ్యాణదుర్గం అక్టోబర్ 22 మనంన్యూస్:** స్థానిక సంస్థ మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా పట్టణంలోని 28 వార్డ్ (కుమ్మర వీధి) వైకాపా అభ్యర్థి టైలర్ శీను ప్రచార జోరు ఊపందుకుంది. గడపగడపకు వెళ్లి ఓటర్ మహాశయులను తమ అమూల్యమైన ఓటు ను ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. అనంతరం అభ్యర్థి టైలర్ శీను మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన ప్రస్తుత కూటమి పాలన తేడాను ప్రజలకు వివరించారు.



## ఇంటింటి ప్రచారం లో టిడిపి జనసేన మారంపల్లిలో ఓటర్లను కలిసిన కూటమి భ్యర్థులు

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ జనసేన కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 9వ వార్డు వెస్ట్ పరిధిలోని మారంపల్లిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు.టీడీపీ తరఫున మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుట్న లక్ష్మీదేవి తిమ్మరాజుకు సైకిల్ గుర్తు, జనసేన తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అమృతకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ప్రచారంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జనసేన అభ్యర్థి అమృత, పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు గంగరాజు భార్య. ఈ ప్రచార కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బోయ లక్ష్మీదేవి, పట్టణ కన్వీనర్ డిష్ మురళి, బుజ్జి, జనసేన రాజేష్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూపురం నియోజకవర్గం తెదేపా జెడ్పీటీసీలు నామినేషన్ల దాఖలు.



హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 22: హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పిఏ సురేంద్రతో కలిసి గురువారం హిందూపురం జెడ్పిటిసి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపు కొటిపి అరుణచాలరెడ్డి సతీమణి భాగ్యలక్ష్మి కొత్తచెరువులో తమ నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా ఇదే రోజు లేపాక్షి మండలం జెడ్పీటీసీగా ఎం.చంద్రకళఆనందకుమార్ నామినేషన్ దాఖలు చేశారు.చిలమత్తూరు మండలం జెడ్పీటీసీగా (టీడీపీ)రంగారెడ్డి తన నామినేషన్ ను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర కొత్తచెరువులో దగ్గర ఉండి అభ్యర్థుల చేత నామినేషన్ పత్రాలను దాఖలు చేయించారు. దేమకేతేపల్లె మాజీ ఎంపీపీ అంజినప్ప,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఆనందకుమార్ టిడిపి సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తరిమెల గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా దేవరకొండ సోమశేఖర్



**శింగనమల అక్టోబర్ 22 మనం న్యూస్:** శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన ఎంపీటీసీ అభ్యర్థి దేవరకొండ సోమశేఖర్ ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జడ్పీటీసీ కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి, తరిమెల వంశీ గోకుల్ రెడ్డి తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం నిర్వహించారు.

## ఆశీర్వదించండి.. హిందూపురాన్ని మరింత అభివృద్ధి చేస్తా

– కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పురిడి మంజునాథ్



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 22:** హిందూపురం మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి పురిడి మంజునాథ్ గురువారం సాయంత్రం పట్టణంలోని లక్ష్మీపురం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బలిజ కులస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురిడి మంజునాథ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి హిందూపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి, ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో హిందూపురం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. కూటమి అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం బలిజ కుల సంఘం పెద్దలు పురిడి మంజునాథ్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏలు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి లావణ్యతో పాటు బలిజ కుల సంఘం పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.